# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం..





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,9.**

ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ ఏ.తమీమ్ అన్సారీయా ఆధ్వర్యములో మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ పై రివ్వు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశములో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య మరియు ఆరోగ్యశాఖలో పని చేస్తున్న సిబ్బంది అందరు ప్రభుత్వము నిర్ణయించిన జాబ్ చార్ట్ ప్రకారము విధులు నిర్వర్తించాలని అదేశించారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్, ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్యకేంద్రాలు,సామజిక ఆరోగ్యకేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు మరియు సర్వజన ఆసుపత్రులు అన్ని కూడా ప్రతి రోజు అన్ని రెజిస్టర్స్ మరియు రికార్డ్స్ ను అన్ని వివరములతో పూర్తి చేసి నింపవలసిందగా తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ స్పందిస్తూ జిల్లాలో అమలు అవుతున్న అన్ని జాతీయ కార్యక్రముల వివరములను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు.ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రములకు ప్రభుత్వము కేటాయించిన లక్ష్యములను సకాలములో స్పందించాలని,ఫామిలీ డాక్టర్ ప్రోగ్రాం కు సంబంధించిన వాహనంలో అన్ని పరికరములతో సదుపాయములతో గ్రామమునకు వెళ్ళలని అన్నారు.ఆ గ్రామమును సందర్శించు తేదీ మరియు వారమును ఆ గ్రామా ప్రజలకు తెలియచేయలని అన్నారు.ప్రభుత్వం వారు కేటాంచిన 14 రకముల టెస్టులను విధిగా చేయలని,104 మొబైల్ వాహనంలో అందించు సేవలను అన్నిటిని అందించాలన్నారు.టిబి మరియు లెప్రసీ కార్యక్రమముల క్రింద ప్రజలలో చెతన్య పరుస్తూ అనుమానిత రోగులను సమీపములో ఆరోగ్యకేంద్రమునకు తగు పరీక్షలు కొరకు పంపాలని కోరారు.ఆరోగ్య శ్రీ ద్వారా లబ్ధి పొందిన వ్యక్తులను పరామర్శించి వారి వివరములను మొబైల్ యాప్ ద్వారా అప్లోడ్ చేయాలన్నారు.అన్ని ప్రభుత్వ వసతి గృహములలో దోమల వ్యాప్తి నివారణ కొరకు ఫాగింగ్ చేసి,గ్రామములలో యమ్.యల్.హెచ్.పి.ల ద్వారా నీటి నమూనా పరీక్షలు జరిపి ఫలితములను వెంటనే పై అధికారులకు తెలియపరచాలని అన్నారు.డి.సి.హెచ్.ఎస్.పరిధిలోని ఆసుపత్రిలలో ప్రసుత్తము ఉన్న సిబ్బంది,ఇంకా కొరత వున్న సిబ్బంది వివరములను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆదేశించినారు.సదరన్ క్యాంపు తేదీల వివరములను ప్రజలకు ముందుగా తెలియజేయాలని,అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో విధిగా సార్ధరణ కాన్పులు చేయాలని ఆదేశించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో ఏళ్ల వేళలా సిబ్బంది అందుబాటులో ఉండలని ఆదేశించారు.ఆసుపత్రులలో పరిశుభ్రత,రోగి సందర్శించువారికీ త్రాగునీరు మరియు అన్ని ప్రదేశాలను పరిశ్రుభ్రముగా ఉండాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చు రోగులతో సానుకూలంగా వ్యవహరించి వారి సమస్యలను తెలుసుకొని వారికీ అవసరమైన మందులు ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రములో వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ప్రోగ్రమ్ అధికారులు,వైద్య కళాశాల ప్రినిసిపాల్స్,.డి.సి.హెచ్.ఎస్. మరియు సూపర్డెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు



# అయ్యవారిపల్లిలో ఐరన్ దొంగలు!!

అర్ధరాత్రి అక్రమంగా తరలింపు

అయ్యవారిపల్లి గ్రామ వాసి గుమ్మళ్ళ సురేష్ గా గుర్తింపు

36 ఇనుప చువ్వలకు పరిహారం చెల్లిస్తానని ఒప్పుకున్నట్లు సమాచారం?

దుండగుడు గుమ్మళ్ళ సురేష్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 9**

పెద్దలు చెప్పిన సామెత ప్రకారం ఎక్కడైనా సరే ఇనుము, ఉప్పు దొంగతనం చేయకూడదని, అలా దొంగతనం చేస్తే అది సంసారానికే మహా చెడ్డ పేరని, కుటుంబాలే కూలిపోతాయనే సామెత పెద్దలు చెబుతుంటారు. అయితే కొందరు దాస్టికానికి పాల్పడి దానికి కూడా కక్కుర్తి పడి ఇనుము , ఉప్పు దొంగతనం చేయడానికి కూడా వెనకడుగు వేయడం లేదు. వివరాల్లోకి వెళితే ప్రస్తుతం నేషనల్ హైవే 167 బి కి సంబంధించిన పనులు సింగరాయకొండ నుంచి పామూరు వరకు పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే. అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన గుమ్మళ్ళ సురేష్ అనే వ్యక్తి ఆదివారం రాత్రి కొందరి సహాయంతో తన సొంత ట్రాక్టర్ లో లోడింగ్ చేసి తీసుకుని వెళ్లారని వలేటివారిపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం?. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొందరు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి ట్రాక్టర్ సహాయంతో గుమ్మళ్ళ సుబ్బారావు కుమారుడు సురేష్ అనే వ్యక్తి గ్రామంలోని మరికొందరు సహాయంతో అయ్యవారిపల్లి గ్రామంలోని మల్లె వాగు బ్రిడ్జి దగ్గర ఉన్న ఐరన్ ను దొంగలించడం జరిగింది. అయితే

తరువాయి 4లో..

# త్రిబుల్ ఐటీలో అధికారుల నిర్లక్ష్య వైఖరి..

కేర్ టేకర్స్ పర్యవేక్షణా లోపం..

ఎక్కడ చూసినా సిగరెట్ ప్యాకెట్లు,మద్యం బాటిల్లు దర్శనం..


కొత్తగా ఔటింగులకు పర్మిషన్..

చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్న విద్యార్థులు..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై 9**

భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో

తరువాయి 4లో..





# చినుకు పడితే చెరువే

**కందుకూరు పెన్ పవర్, జూలై 9**

కందుకూరు పట్టణంలో పలులో తట్ట ప్రాంతాలు చినుకు పడితే చెరువుల్లాగా మారుతున్నాయి. పట్టణంలోని తూర్పు యాదవపాలెం నందు రాత్రి కురిసిన అకాల వర్షానికి తూర్పు యాదవపాలెం జలమయమయ్యాయి. కాలనీలోకి భారీగా వర్షపు నీరు





ఇళ్లల్లోకి చేరి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం పై కందుకూరు మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డికి టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు స్థానిక

తరువాయి 4లో..


# కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తాను

– బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల జులై 9**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషిచేస్తోంది. గత ఐదేళ్లు ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమయ్యారు. అలాంటివారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ని వారి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. పెన్షన్ ల కోసం వృద్ధులు,

తరువాయి 4లో..





మూడవ పేజీ తరువాయి

# చినుకు పడితే చెరువే

వార్డు నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కమిషనర్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి బ్రహ్మయ్య,గుమ్మడి శివ, కాకుమాని మాల్యాద్రి, పొడపాటి రాధా తదితరులు పాల్గొన్నారు.



## కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తాను

వికలాంగులు, మహిళలు, ఉద్యోగాల కోసం యువత, సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాల ఉద్యోగాలు, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివచ్చిన వారికీ ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు హామీ ఇచ్చాను. దీంతో సామాన్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అయ్యవారిపల్లిలో ఐరన్ దొంగలు!!



ముందుగా పక్క ప్లాన్ ప్రకారం నేషనల్ హైవే వారి దగ్గర గుమస్తాగా పనిచేస్తున్న అద్దంకి కి చెందిన ప్రదీప్ అనే వ్యక్తిని ముందుగానే లోబరుచుకొని తనకు కొంత నగదు ముట్ట చెప్పి అనంతరం ఒక పథకం ప్రకారం ఇనుమును దొంగిలించినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న పెన్ పవర్ పోలీస్ స్టేషన్ కు చేరుకోని జరిగిన సంఘటన పై ఆరా తీయగా అప్పటికే గుమ్మళ్ళ సురేష్ అక్కడికి చేరుకొని తప్పు జరిగిందని 36 చువ్వలకు తగిన నష్టపరిహారం చెల్లిస్తానని కొందరు మద్య వర్తకులు కు చెప్పినట్లు కూడా తెలిసింది . అయితే 36 చువ్వలే కాకుండా ఇంకా మరికొన్ని చువ్వలు అపహరణ జరిగినట్లు హైవే అధికారులు పోలీసు వారికి ఫిర్యాదు చేసినట్లు కూడా సమాచారం? . అయితే ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా దుండగులు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తుంది.

# త్రిబుల్ ఐటీలో అధికారుల నిర్లక్ష్య వైఖరి..







గత కొంతకాలంగా త్రిబుల్ ఐటీ వైపు అడుగులు వేయటంలో బాలికలు అత్యధిక శాతం త్రిబుల్ ఐటీ వైపు మొగ్గు చూపుతున్నారు.ఒంగోలు నగరంలో త్రిబుల్ ఐటీ కాలేజీ ఏర్పాటు చేసిన అప్పటి నుంచి స్టూడెంట్స్ అనేక ఇబ్బందులకు గురి అవుతూ వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించడంలో గత ప్రభుత్వంలో విమర్శలకు దారి తీసింది.ఎన్నడూ లేని విధంగా త్రిబుల్ ఐటీ కాలేజీలోకి విచ్చలవిడిగా మద్యం బాటిల్లు, సిగరెట్ ప్యాకెట్, త్రిబుల్ ఐటీ క్యాంపస్ లో విచ్చలవిడిగా దర్శనం ఇవ్వటంపై పలు విమర్శలు తావిస్తుంది.ఎప్పుడు స్టూడెంట్స్ ను పర్యవేక్షించాల్సిన కేర్ టేకర్స్ చూసి చూడనట్టు వదిలేయటం స్టూడెంట్స్ పై పర్యవేక్షణ లేకపోవడం వల్ల వందల సంఖ్యలో త్రిబుల్ ఐటీ లో చదువుకునే స్టూడెంట్స్ క్యాంపస్ లో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారటం తోటి విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తుందని అని చెప్పొచ్చు.దీనిపై జిల్లా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి స్టూడెంట్స్ ఏం చేస్తున్నారు, వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి గతంలో మాదిరిగా కేర్ టేకర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి కాలేజీ క్యాంపస్ లోకి సిగరెట్లు,మద్యం బాటిళ్లు ఎలా తీసుకుని వస్తున్నారనే దాని పై ప్రత్యేక దృష్టి సాధించి ఎస్డబ్ల్యుఓ పర్యవేక్షణలో కేర్ టేకర్లు స్టూడెంట్ పట్ల నిఘ పెట్టి ఇలాంటి కార్యక్రమాలు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకొని, స్టూడెంట్ జీవితాలు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా కఠినమైన చర్యలు తీసుకొని,కేర్ టేకర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి కాలేజీ లో చదువుతున్న స్టూడెంట్స్ పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా జిల్లా అధికారులు,త్రిబుల్ ఐటీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్టూడెంట్ కోరుకుంటున్నారు.

## పోలేరమ్మ దేవాలయంలో చోరీకి

# దొంగల విఫలయత్నం

సీసీ కెమెరాల ఆధారంగా పట్టుకున్న గ్రామస్తులు.
దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొమరోలు పోలీసులు
గోనెపల్లి కు చెందిన పోలేరమ్మ ఆలయంలో గతంలో
రెండుసార్లు జరిగిన చోరీ.
హుండి పగలగొట్టి నగదు దోచుకెళ్లిన దొంగలు.
రెండు దొంగతనాలపై ఎలాంటి పురోగతి కనిపించడం లేదని గ్రామస్తుల నిరసన విచారం.





**కొమరోలు పెన్ పవర్ జూలై 9**

కొమరోలు మండలం గోనెపల్లి పొలాల్లో ఉన్న పోలేరమ్మ ఆలయంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు చోరీకి ప్రయత్నిస్తుండగా సీసీ ఫుటేజ్ ఆధారంగా సెల్ఫోన్ల ద్వారా తెలుసుకున్న గ్రామస్తులు వెళ్లి దొంగలను పట్టుకుని దేహశుద్ధి చేసిన సంఘటన జరిగింది. గోనెపల్లి కు చెందిన గ్రామస్తులు కడప అమరావతి హైవే రోడ్డు పక్కన గల పొలాల్లో రెండేళ్ల క్రితం పోలేరమ్మ ఆలయాన్ని అధునాతనంగా నిర్మించారు. ఆ మేరకు పూజారి నిత్యం ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు .అందులో భాగంగా సోమవారం రాత్రి పూజా కార్యక్రమాలు ముగించుకొని ఆలయానికి తాళం వేసి పూజారి ఇంటికి వెళ్ళాడు. అయితే అర్ధరాత్రి తరువాత ఇద్దరు దొంగలు ఆలయంలో ప్రవేశించేందుకు ప్రధాన ద్వారాలు తెరిచే ప్రయత్నం చేస్తుండగా ఆలయంలో ఉన్న సిసి కెమెరాలను సెల్ఫోన్లకు అనుసంధానం చేసి ఉండటంతో ఆ మేరకు దొంగలు చేస్తున్న ప్రయత్నాన్ని ఆ గ్రామంలోని కొందరు యువకులు సెల్ఫోన్లో గేమ్స్ చూస్తుండగా పోలేరమ్మ ఆలయంలో దొంగలు ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యాలను చూశారు. వెంటనే గ్రామస్తులకు తెలియజేయగా, వారు హుటాహుటిన ఆలయం వద్దకు చేరుకొని చాకచక్యంగా ఇద్దరు దొంగలను పట్టుకొని దేహశుద్ధి చేశారు. వెంటనే ఆ గ్రామస్తులు కొమరోలు పోలీసులకు తెలియజేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకున్నారు. సదరు ఇద్దరు దొంగలు వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం అక్కల రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒకే సామాజిక వర్గానికి చెందిన రాజనాల సూరి ,దాసరి పల్లె కిరణ్ గా గుర్తించారు. అయితే అదే పోలేరమ్మ ఆలయంలో గత ఏడాది రెండు పర్యాయాలు చోరీ జరిగింది. దొంగలు ఆలయంలోని హుండి పగలగొట్టి అందులో గల నగదును దోచుకెళ్లారు. ఆ మేర గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. అయితే సదరు రెండు సంఘటనలపై ఎలాంటి పురోగతి కనిపించలేదని గ్రామస్తులు విచారం, నిరసన వ్యక్తం చేస్తున్నారు .కాగా సోమవారం అర్ధరాత్రి పట్టుబడిన దొంగలు గతంలో జరిగిన చోరీకి సంబంధించిన వారా? కాదా? అనే కోణంలో పోలీసులు తర్యాప్తు చేస్తున్నారు. పోలేరమ్మ ఆలయం ధర్మకర్త గోనే రంగ స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# మేలు జాతి ఆవు పోషణలో రైతుకు లాభం





**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 9:**

మేలు జాతి పశుపోషణలో రైతులు ఆర్థికంగా మెరుగుపడతారని హెరిటేజ్ డెయిరీ ప్రాంతీయ(విజయవాడ) అధికారి నాగ అప్పారావు అన్నారు. వేమూరు నియోజకవర్గంలోని బొద్దులూరుపాడులో భట్టిప్రోలు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం హెచ్పిసి 2001 టెండర్ నందు పాడి రైతు అవగాహన సదస్సు జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ ప్రాంతీయ అధికారి నాగ అప్పారావు విచ్చేసి మాట్లాడుతూ పాడి పశువుల పెంపకం లో పాత సాంప్రదాయ పోషణ వలన నష్టాలు వస్తు న్నాయన్నారు.కొత్త సాంకేతిక విధానం పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదన్నారు.గేదెల పెంపకం కంటే ఆవులు పోషణలో అధిక ఆదాయం పొందగలరని అన్నారు. ప్రతి రైతు ఆవులు మన వాతావరణానికి సరిపడవని అపోహలో ఉన్నారని ఇజ్రాయిల్ వంటి దేశాల్లో అధిక ఉష్ణోగ్రత వాతావరణం లో కూడా ఆవులు పెంపకం సత్ఫలితాలను ఇస్తుందని తెలిపారు. పాడి రైతులు సత్వర వైద్య సహాయం కొరకు వెట్ ప్లస్ యాప్ ఉపయోగం గురించి క్షుణ్ణంగా తెలియపరిచారు. మరియు మొబైల్ నెంబర్ 7815 9 12 266 సంప్రదించగలరని తెలిపారు.పశుదాణా గురించి వివరిస్తూ హెరిటేజ్ మిల్క్ జాయ్ దానను వాడుట వలన అధికంగా అరలీటర్ పాలు వరకు ప్రతి పసుపు నుండి సంపాదించవచ్చని తెలిపారు.మరియు పొదుగు వ్యాధి సత్వర నివారణకు అలోవెరా జెల్లతో నివారించవచ్చునని తెలిపారు.హెచ్పిసి పాల సేకరణ కేంద్రం వలన పాడి రైతులకు పాల బిల్లులు వారి ఖాతాలో ప్రతి 10 రోజులకు జమ అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హెరిటేజ్ భట్టిప్రోలు యూనిట్ ఇంచార్జ్ షేక్ ఖాదర్ వలీ,సూపర్వైజర్ జొన్నా నాగేశ్వరరావు, పాడి రైతులు స్థానిక పాల సేకరణ ప్రతినిధి ఎం శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# వంట గ్యాస్‌తో ఈకేవైసీ లింక్‌పై కేంద్రం కీలక ప్రకటన

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జూలై 9**



గ్యాస్ వినియోగాదారులు ఈకేవైసీ రిజిస్టర్ చేసుకోవాలని, లేదంటే సబ్సిడీ కట్ అవుతుందంటూ గత కొద్ది నెలలుగా ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటన బాగా వైరల్ అవడంతో ప్రజలు భయంతో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కేంద్రాల వద్దకు బారులు తీరారు. మరోవైపు గ్యాస్ కంపెనీలు సైతం ఈ ప్రక్రియను ప్రారంభించడం గ్యాస్ ఏజెన్సీల వద్ద మాత్రమే ఈకేవైసీ రిజిస్టర్ చేసుకోవాలని స్పష్టం చేయడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు. అయితే, ఈ అంశంపై తాజాగా కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈకేవైసీ ప్రక్రియపై క్లారిటీ ఇచ్చింది. ఈకేవైసీ లింకింగ్‌కు ఎలాంటి తుది గడువు విధించలేదని తేల్చి చెప్పారు. కొన్ని గ్యాస్ కంపెనీలు తమ వినియోగదారులను ఈకేవైసీని పూర్తి చేయాలని ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని చెబుతున్నాయి. దీంతో వినియోగదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కేరళ శాసనసభ ప్రతిపక్ష నేత వీడీ సతీషన్ స్పందించారు. ఇదే అంశంపై కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించిన కేంద్ర మంత్రి ఈకేవైసీ ప్రక్రియపై క్లారిటీ ఇచ్చారు. ఈకేవైసీ రిజిస్టర్‌కు ఎలాంటి చివరి తేదీ పెట్టలేదని తేల్చి చెప్పారు. అయితే, అసలైన లబ్ధిదారులను గుర్తించేందుకు బోగస్ కస్టమర్లను గుర్తించేందుకే ఈకేవైసీ ఆధార్ లింకింగ్ ప్రక్రియను చేపడుతున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. 8 నెలల క్రితమే ఈ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. అయితే, వినియోగదారులు ఏజెన్సీల వద్దకే వెళ్లాల్సిన పని లేదని, ఎల్‌పీజీ డెలివరీ సిబ్బంది గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే సమయంలోనే కస్టమర్ల వివరాలను వెరిఫై చేస్తారని చెప్పారు. వారి మొబైల్ ఫోన్లలోనే వినియోగదారుల ఆధార్ కార్డుతో గ్యాస్ బుక్ లింక్ చేస్తారని కేంద్ర మంత్రి తెలిపారు. ఒకవేళ కస్టమర్లకు అవకాశం ఉంటే తమ దగ్గర్లోని గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి కూడా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయొచ్చని తెలిపారు కేంద్ర మంత్రి. అంతేకాదు వినియోగదారులు తమ మొబైల్‌లో గ్యాస్ కంపెనీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని సొంతంగా కేవైసీని పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.

# పీజీ ఫలితాలలో శ్రీహర్షిణి విద్యార్థికి యూనివర్సిటీ ఫస్ట్...






**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై 9**

ఫిబ్రవరి 2024 ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నిర్వహించిన పీజీ మొదటి సెమిస్టర్ ఫలితాలు సోమవారం విడుదల చేయడం జరిగినది. అందులో శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కాలేజీ విద్యార్థులు యూనివర్సిటీ మొదటి ర్యాంక్ సాధించి విజయ భేరి మోగించారు.అందులో ఎం ఎస్ సి కంప్యూటర్ సైన్స్ 70 మంది విద్యార్థులు హాజరుకాగా 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినారు.అందులో కటారి యామిని 700 మార్కులకు గాను 634 మార్కులు సాధించి యూనివర్సిటీ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు.వీ హర్షిత 628 మార్కులతో రెండవ స్థానాన్ని, కే గౌతమి 621 మార్కులతో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఎమ్ ఎస్ సి కెమిస్ట్రీలో 56 మంది విద్యార్థులు హాజరుకాగా 50 మంది ఉత్తీర్ణత సాధించినారు.అందులో చెరుకూరి మహిత 650 మార్కులకు గాను 566 మార్కులతో యూనివర్సిటీ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు.జి భావన 552 మార్కులతో రెండవ స్థానాన్ని,కే హేమ 546 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు.ఎం.ఎస్.సి మ్యాథమెటిక్స్ 38 మంది విద్యార్థులు హాజరుకాగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినారు.అందులో గుండ్రెడ్డి స్వప్న 600 మార్కులకు గాను 483 మార్కులతో యూనివర్సిటీ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.రెండవ స్థానాన్ని జి పుష్పలత 480 మార్కులతో, మూడవ స్థానాన్ని టీ.సంపత్ కుమార్ 472 మార్కులతో కైవసం చేసుకున్నారు.మరియు ఎమ్.ఎస్.సి ఫిజిక్స్ లో యూనివర్సిటీ స్థాయిలో కేవలం ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించగా అందులో ఇద్దరు విద్యార్థులు శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కాలేజీ వారు కావడం గర్వకారణం.

## విద్యార్థి స్కూల్ ఫీజుకు సూర్యశ్రీ ట్రస్ట్ ఆర్థిక సహాయం..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,9**

ఒంగోలు పేర్ని మిట్టకు చెందిన అబ్దుల్ గఫూర్ తల్లిదండ్రులు చనిపోయి వృద్ధురాలు నాయనమ్మ అయినటువంటి మహబూబి దగ్గర పెరుగుతున్నడు. షేక్ అబ్దుల్ గఫూర్ సమాత నగర్ లోని సాయి కాన్వెంట్ లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు.చదువులో మంచి ప్రతిభ చూపిస్తున్నాడు.కానీ స్కూల్ ఫీజు మరియు పుస్తకాలు కొనే ఆర్థిక స్తోమత లేక సూర్యా శ్రీ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ భాష కి సంప్రదించారు.ప్రావాస భారతీయుడు ధాత కుర్ర అనిల్ కుమార్ తో మాట్లాడి అబ్దుల్ గఫూర్ కు స్కూల్ ఫీజు మరియు పుస్తకాల నిమిత్తం 15,000 రూపాయలు ట్రస్టు కార్యాలయం నందు చైర్మన్ సయ్యద్ షహనాజ్ సర్దార్ భాషా చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ మాట్లాడుతూ అబ్దుల్ గఫూర్ భవిష్యత్తులో బాగా చదువుకుంటే తన విద్యకు తప్పకుండా ట్రస్ట్ తరఫున సహాయం చేస్తా అని సర్దార్ బాషా తెలియజేశారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యం




**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 9**

ఖరీఫ్ సాగు చేసే ప్రతి ఒక్క రైతు నాణ్యమైన విత్తనాలు సేకరించి అధిక దిగుబడులు పొంది,ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జి మీరయ్య అన్నారు. మండలంలోని సూరేపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వరి విత్తనాలనుఅందించారు. బిపిటి 5204 వరి విత్తనాలను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు బుర్ర షరాబంది,వాక శేషుబాబు, గోవర్ధనగిరిసుధాకరరావు,తదిత రైతులు పాల్గొన్నారు.వెద పద్ధతిన వరి సాగు చేయు రైతులు 48 గంటల్లోపుకలుపు,గడ్డి మందులు స్ప్రే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బుర్రా షరాబంది,వాకా శేషుబాబు,గోవర్ధనగిరి సుధాకర్ మరియు ఎం పి ఈ ఓ నరేష్, రైతులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 9**



పార్టీ అధినేత మార్గదర్శ కత్వంలో పనిచేసి,పార్టీ బలోపేతా నికి కలసికట్టుగా కృషి చేయాలి గాని,మనలో మనం కక్ష సాధింపు చర్యలకు దిగటం సహేతుకం కాదని జనసేన జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధబ్రహ్మం అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలం నుండి తనపై పార్టీకి సంబంధించిన వ్యక్తులే కుయుక్తితో,కక్షతో తాను బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన పార్టీకి చెందిన ఫ్లెక్సీలను చించి వేయటం, ధ్వంసం చేయటం జరుగుతున్నదన్నారు. పార్టీలో అంతర్గత కలహాలతో ఈ విధంగా సంచరిస్తే పార్టీ కి సమాజంలో గుర్తింపు తగ్గి మనమే ఇబ్బందుల గురి అవుతామని హితవు పలికారు.ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని పునరాలోచించి,కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, లేనిపక్షంలో పార్టీ అధినేత దృష్టికి సాక్షాధారాలతో తీసుకువెళ్లటం జరుగుతుందని ఆమె తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య

### ఆర్జేడి లింగేశ్వర రెడ్డి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 9**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని గుంటూరు జోన్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి లింగేశ్వర రెడ్డి అన్నారు. కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న టీచ్ టూల్ పర్యవేక్షకుల శిక్షణ కార్యక్రమాలను ఆయన మంగళవారం పరిశీలించారు. పది రోజుల శిక్షణ కార్యక్రమాలలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో విద్యార్థులకు బోధనలో భాగంగా అందించాలని ఆయన సూచించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు సమగ్ర బోధనా విధానాలను ఉపాధ్యాయులు ఆచరించాలని ఆర్జెడి లింగేశ్వర రెడ్డి కోరారు. ఈవిద్యా సంవత్సరంలో టీచ్ టూల్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి తరగతి గదుల్లో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. బడి బయట ఉన్న పిల్లలందరినీ పాఠశాలలో చేర్చడం ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. నూరు శాతం నమోదు లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను పాఠశాలల్లో అమలు చేస్తుందన్నారు. దీనికిగాను నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను




అమలు చేస్తున్నామన్నారు. స్టూడెంట్ కిట్స్ ని విద్యార్థులకు అందించాలన్నారు. ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలు, బూట్లు, బ్యాగులు, బెల్టులు తదితర సామగ్రిని అన్ని పాఠశాలలకు ఇప్పటికే చేర్పించడం జరిగిందని అన్నారు. విద్యాప్రదేశ్ కార్యక్రమాలను పాఠశాలల్లో కచ్చితంగా అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉపాధ్యాయులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్జెడి లింగేశ్వర రెడ్డి వెంట మండల విద్యాశాఖ అధికారులు రాజాల కొండారెడ్డి, జి సంజీవి, యువి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులను కించపరిచిన

# దాస్ పైలా పై చర్యలు తీసుకోవాలి..

**– అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘం రాష్ట్ర టెక్నికల్ ఇంచార్జి డా.లంకా ప్రసన్న కుమార్ శర్మ**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,9**



పార్వతీపురం నియోజకవర్గంలోని శివిని గ్రామంలో ఉండే దాస్ పైలా అనే అతను అద్వైత మతాన్ని అనుసరించే పౌరోహిత బ్రాహ్మణులను కించపరుస్తూ నానా విధాలుగా దర్భాషలాడుతూ మానసిక క్షోభను కలియగిస్తున్నారని అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘం రాష్ట్ర టెక్నికల్ ఇంచార్జి డా.లంకా ప్రసన్న కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డా.లంకా మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు అనడమే తప్పు, ఎన్నడూ ఎవరిని కించపరచడం దుర్భాషలాడడం తెలియని పౌరోహిత బ్రాహ్మణుల ఆత్మాభిమానం దెబ్బతినే విధంగా చాలా అవమానకరంగా మాట్లాడుతూ ఫేస్బుక్, వాట్సప్, యూట్యూబ్ ప్రసార మద్యమాలలో అప్లోడ్ చేయుచూ, బ్రాహ్మణుల మధ్య మతపరమైనటువంటి ఉద్రేకతలు చెలరేగేటట్టుగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతిని మానసిక క్షోభను అనుభవిస్తున్నారని తెలిపారు.దాస్ ఫైలాను 11వ తేదిలోపు అరెస్ట్ చేయాలని అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘం ప్రకాశం జిల్లా శాఖ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.లేదంటే 12వ తేది రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాలు మూతవేసి ధర్నాలు చేస్తామని తెలిపారు.మరేతరులు బ్రాహ్మణులను కించపరిచే విధంగా ప్రవర్తించకుండా దాస్ ఫైలా అతనిపై కఠిన చర్యలు తీసుకొని బ్రాహ్మణ జాతిని సంరక్షిస్తారని,బ్రాహ్మణ జాతి ఆత్మాభిమానాన్ని నిలబెట్టాలని ఈ సందర్భంగా అయన కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆర్ మల్లికార్జున రావు, సభ్యులు ఉప్పలపాటి కళా వంశీధర్, రావినూతల సుధాకర్, మంచెళ్ళ నారాయణమూర్తి, రాయసం వేంకట సాయి కృష్ణ, శివదేవుని మురళీధర్ తదితర సభ్యులు పాల్గొని ఖండించారు.

# సేవా భావం ఎంతో గొప్పది

## పొదిలి మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర రెడ్డి

**పొదిలి, పెన్ పవర్ జూలై 9**

సేవా భావం అన్నింటికన్నా ఎంతో గొప్పదని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ ఎల్ చంద్రశేఖర రెడ్డి అన్నారు. మంగళవారం నాడు పొదిలి లో దివ్యాంగ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక వికలాంగుడికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు ఇటీవల ఒక ప్రమాదంలో తన రెండు చేతులు కోల్పోయిన వికలాంగుడికి ఆర్థిక సాయం అందించడం ఎంతో హర్షనీయమన్నారు అలాగే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దివ్యాంగ రక్షక ఫౌండేషన్కు 3000 రూపాయలు విరాళం అందించిన సిరిగిరి రామకృష్ణను కూడా మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర రెడ్డి అభినందించారు తాను కూడా తన వంతు సహాయంగా హితోది కం గా పేద వర్గాలకు సాయం అందిస్తున్నారని, ఇది తనకు ఎంతగానో ఆనందాన్ని కలగజేస్తుందని మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర రెడ్డి చెప్పారు అలాగే రక్షక ఫౌండేషన్ సేవా సంస్థకు మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కూడా తన వంతు నగదు సాయం అందించారు ఈ కార్యక్రమంలో




దివ్యాంగ రక్షక్ ఫౌండేషన్ సేవా సంస్థ నాయకులు బీవీ నరసింహారావు, బ్రహ్మారెడ్డి, మస్తాన్ భాష, శ్రీను, రాధా, ఆంజనేయులు, ధనలక్ష్మి, దుర్గ లక్ష్మి, రాజేష్, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎడ్ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన "గోరంట్ల" విద్యార్థులు...

### విద్యార్థులను అభినందించిన సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నారాయణ బాబు..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,9**

ఉమ్మడి ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరం లోని పెళ్ళూరు కాలనీలో ఒకటిన్నర సంవత్సరం క్రితం నూతనంగా ఏర్పాటు చేయబడిన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పరిధిలో పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు సంభంధించిన ఫలితాలు ఒక్కొక్కటిగా విడుదల అవుతున్నాయి.తాజాగా పి.జి.మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అధికారులు ఇటీవలే విడుదల చేసారు.ఈ ఫలితాలలో ఎం.ఎడ్ విభాగంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో ఉన్న మొత్తం 9 ఎం.ఎడ్ కళాశాలల నుంచి 182 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 65 శాతం ఉత్తీర్ణతతో మొత్తం 118 మంది విద్యార్థులు పాసైనారు.వీరిలో ఒంగోలు నగరం లోని మహేంద్ర నగర్ లో ఉన్న జి.వి.అండ్ ఏ.డి.ఎస్.ఎల్.విద్యా బోధనా కళాశాల నుంచి మొత్తం 27 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 27 మంది విద్యార్థులు పాసు కావడంతో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అయింది.నూతనంగా యూనివర్శిటీ ఏర్పడిన మొదటి సంవత్సరం లోనే ఎం.ఎడ్ విభాగం నందు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల గోరంట్ల విద్యా బోధనా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.వీర నారాయణ బాబు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వీర నారాయణ బాబు తోబాటు ఎం.ఎడ్ విభాగం ఇన్చార్జి కొత్తూరు. బలరాం, బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.ప్రసాద రావు తదితరులు హృదయ పూర్వకంగా అభినందించారు.అదే విధంగా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేసిన కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సైతం గోరంట్ల విద్యా బోధనా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.వీర నారాయణ బాబు అభినందించారు.అంతే కాకుండా భవిష్యత్ లో కూడా తమ విద్యా బోధనా కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు వీలుగా ప్రదానాచార్యునితో పాటు బోధన,బోధనేతర సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన సూచించారు.

## ఎంపీ ని కలిసిన జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల జులై 9**

బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను మంగళవారం ఎంపీ కార్యాలయంలో బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ పూల కుండి బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు... ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పకడ్బందీగా ప్రజల కోసం ఇసుకను ఉచితంగా అందిస్తుంది.. ఆ ఇసుకను ఎవరు అన్యాక్రాంతం చేయకుండా ఉండడానికి గట్టి నిఘ ఏర్పాటు చేయాలని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం జీవ ప్రకారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుకను తోలుకోవడానికి అనుమతి ఉంది కాబట్టి టైం దాటిన తర్వాత ఎవరూ కూడా ఇసుకను రవాణా చేయరాదని తెలిపారు.. ఇల్లీగల్ ట్రాన్స్పోర్ట్ నివారించాలని దీనిపై రవాణా శాఖ అధికారులు నిఘా ఉంచాలని ఎంపి సూచించారు... అలాగే బాపట్ల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఎంత మంది సిబ్బంది ఉంటారు వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## రాచర్ల ఎస్సైగా ఇమ్మానియేల్

**గిద్దలూరు పెన్ పవర్ 9**



రాచర్ల ఎస్సైగా పందిటి ఇమ్మానియేల్ బాధ్యతలు చేపట్టారు జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి ఎం బాలసుందర్రావు ఆయనను రాచర్ల ఇంచార్జ్ ఎస్సైగా నియమించారు ఈ మేరకు మంగళవారం ఇమ్మానియేల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేస్తున్న పి సుబ్రహ్మణ్యం ఆయన సొంత జిల్లా తిరుపతికి బదిలీ అయ్యారు.

# రైతు బజార్ సందర్శించిన జె.సి.ఆర్. గోపాలకృష్ణ





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,9**

ఒంగోలు నగరంలోని రైతు బజార్ ను మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ సందర్శించి పారిశుధ్య ఏర్పాట్లను,రైతు బజార్ నిర్వహణను పరిశీలించారు.జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ జశ్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్.ఐ మాధవరావు



**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 9**

ప్రతి ఒక్క వాహన దారుడు సరైన పత్రాలు కలిగి ఉండాలని,రోడ్ భద్రత నియమాలను పాటించాలని ఎస్.ఐ మాధవరావు అన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలో ఎస్.ఐ మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలను లేని వాహన దారులకు చలానాలు విధించారు.అనంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.అనంతరం ఎస్.ఐ మాట్లాడుతూ...ప్రతి ఒక్క వాహన దారుడు ప్రయాణ సమయంలో సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలని అలాగే మద్యం తాగి వాహనాలు నడపకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ను కలిసిన మాగుంట..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్ ఒంగోలు జులై 9**

ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి మరియు మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ ను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డితో పాటు యువ నాయకుడు మాగుంట రాఘవరెడ్డి, నరసరావుపేట ఎంపీ శ్రీ లావు కృష్ణదేవరాయలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.



# కొండి కందుకూరులో పశుగ్రాస వారోత్సవాలు







**కందుకూరు పెన్ పవర్, జూలై 9**

కొండి కందుకూరు గ్రామములో రైతు సేవా కేంద్రం నందు పశు గ్రాస వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్ర మోహన్ హాజరై రైతులకు మేలైన పశు గ్రాసాల సాగు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. మేలైన పశు గ్రాసాలు సాగు చేయడం ద్వారా పాల ఉత్పత్తి పెరిగి తద్వారా పాడి పోషణ లాభదాయకంగా ఉంటుందని పశు పోషకులకు అవగాహన కలిపించారు. సూపర్ నేపియర్ బహు వార్షిక పశు గ్రాసం నీటి వసతి ఉన్న వాళ్ళు నాటుకోవడం వలన ఒక హెక్టర్ కి 80 నుండి 100 టన్నుల పశు గ్రాసం లభిస్తుంది అని తెలిపారు. గడ్డి ఖత్తిరించే మిషన్ వాడటం వలన 10 నుండి 20 శాతం గడ్డి వృధా కాకుండా, 5 నుండి 10 శాతం పాల దిగుబడి వస్తుంది అని కనుపుల గడ్డిని 3 నుండి 4 అంగుళాలు సైజు గడ్డి కత్తిరించడం వలన రుచిగా ఉండి ఆహారం బాగా తీసుకొంటాయని తద్వారా పాల దిగుబడి పెరుగుతుంది అని తెలియజేసారు. ఈకార్యక్రమంలో కోవూరు పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్ సీజనల్ గా వచ్చే వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. వర్షాలు పడటం వలన గొంతు వాపు జబ్బు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు రైతులు వేయించుకోవాలని సూచించారు. గొర్రెలలో నీలి నాలుక వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని సన్న జీవాల రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పశు వైద్య సహాయకులు విజయ సాగర్, జయ సుహాస్, లోకేష్ కుమార్, రైతులు పాల్గొన్నారు. అనంతరం జిల్లలముడి గ్రామంలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీం ద్వారా నిర్మితం అవుతున్న బెజవాడ శ్రీను గొర్రెల షెడ్ ని పరిశీలించారు.

# నిమ్మ చెట్లు నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి -సిపిఐ డిమాండ్



**కందుకూరు పెన్ పవర్, జూలై 9**

వలేటివారిపాలెం మండలంలోని అంకభూపాలపురం గ్రామంలో పేకాట నరసింహం అనే రైతు పొలంలో నిమ్మ చెట్లు నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వలెటివారి పాలెం మండలం అంక భూపాలపురం సర్వే నెంబర్ 63/3 లో0.24 సెంట్లు భూమికి యజమాని అయిన పెగడ నరసింహం పశువుల మేత వేసుకున్న తరుణంలో పెగడ నరసింహారావు, పెగడ మాలకొండయ్య, పెగడ సత్యనారాయణ, పెగడ అక్కమ్మ, పెగడ మనోజు, పెగడ బాలకృష్ణ, పెగడ ఓంకారం అనే వ్యక్తులు తమ పొలంలోని పశువుల మేతను ట్రాక్టర్ తో అక్రమంగా దున్నడంతో వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని సదరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ పెగడ నరసింహం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వారిపై కేసు నమోదు చేశారని అయినా వారిపై చర్యలు తీసుకోకపోవడం సరైనది కాదని ఆయన అన్నారు. అయితే సోమవారం మరల పెగడ నరసింహం పొలంలో వేసుకున్న నిమ్మ చెట్లను గతంలో పశువుల మేతను ట్రాక్టర్ తో అక్రమంగా దున్నిన వ్యక్తులే తిరిగి నరకటం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో వారిపై కేసు పెట్టిన వెంటనే పోలీస్ అధికారులు చర్యలు తీసుకొని ఉంటే నేడు నిమ్మ చెట్లను వారు నరికే పరిస్థితి ఉండేది కాదని దీనికి పోలీస్ అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రధాన కారణం అని ఆయన ఆరోపించారు. ఎప్పటికైనా నిమ్మచెట్టు నరికిన వారిపై చర్యలు తీసుకొని పెగడ నరసింహం అనే రైతుకు న్యాయం చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆయన కోరారు. నేటిపక్షంలో సిపిఐ పార్టీ తరపున కార్యాచరణ రూపొందించుకొని ఆ రైతుకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, మర్రి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూటం గెలుపుతో దోర్నాల నుండి శ్రీశైలం పాదయాత్ర రైల్వే కోడూర్ జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్









**పెద్దదోర్నాల, పెన్ పవర్ జూలై 9**

మండల కేంద్రం పెద్ద దోర్నాల నుండి కడప జిల్లా రైల్వే కోడూర్ జనసేన ఎమ్మెల్యే మంగళవారం దోర్నాల అయ్యప్ప స్వామి దేవస్థానము నందు ప్రత్యేక పూజలు నిర్వహించుకొని శ్రీశైల మహా క్షేత్రమునకు పాదయాత్రగా బయలుదేరడం జరిగింది. ఎన్డీఏ కూటమి విజయకేతనం ఎగరవేయడంతో శ్రీశైల మల్లికార్జున స్వామి మొక్కులలో భాగంగా ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భముగా దోర్నాల తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు ఆయనకు సంఘీభావం ప్రకటించి ఆయనతో జనసేన నాయకులు పాదయాత్ర కొనసాగించడం జరిగింది. ఈ పాదయాత్రలో జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మురళి, చింతగుంట్ల మల్లికార్జున,కమ్మ వెంకటేశ్వర్లు (పెద్ద పండు), వేమా దాసయ్య ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి రావి క్రింది సుబ్బరత్నం బీసీ సెల్ మండల అధ్యక్షులు కడిమెట్ల శ్రీనివాస యాదవ్ కొప్పుల సుబ్బారెడ్డి తంగిరాల చెన్నారెడ్డి తల్లా సురేష్ గుర్రాల ప్రసాద్ షేక్ మంజూర్ మహేందర్ రెడ్డి అరవ శ్రీధర్ మిత్రబృందం తదితరులుతదితర నాయకులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

## వేరియేషన్ సహించం

## మెనూను సక్రమంగా అమలు చేయాలి

## తాను వసతి గృహాలను పరిశీలిస్తా

## ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 9**

గిద్దలూరు నియోజకవర్గంలో ని ఎస్సి ' బీసీ వసతి వృహాల్లో విద్యార్థుల కు వలసిన మౌలికసదుపాయాలు కల్పించాలని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తు ముల ఆశోక్ రెడ్డి ఆదేశించారు తనుకూడా వసతి గృహాలు సందర్శిస్తామని వసతి గృహాల్లో వేరియేషన్ ఉంటే సహించేది లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెచ్చరించారు కొన్ని వసతి గృహాల్లో మెనూ సరిగా అమలు చేయడం లేదని తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. వసథిగృహ సంక్షేమాధికారులు తప్పనిసరిగా వసతి గృహాలు వెళ్లి అందులో నివసించే విద్యార్థుల యోగ క్షేమాలను గమనిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు ప్రయివేట్ భవనాల్లో నిర్వహించే వసతి గృహాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉండేవిధంగా చూడాలని టాయిలెట్స్ బాతు రూములు విద్యార్థుల సంఖ్యకు సరిపడే విధంగా 'నీటివసతి ఉండే లా చర్యలు తీసుకోవాలన్నారు కొన్ని వసతి గృహాల్లో సిబ్బంది కొరత విషయాన్ని సంబంధిత శాఖ అధికారులతో సంప్రదించి ఖాళీలను భర్తీకి కృషి చేస్తామని తెలిపారు వసతి గృహాల్లో విద్యార్థులు వచ్చి చేరేవిధంగా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు.

# వాతావరణం లో మార్పుల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 9**

మండలంలోని పెద్ద బొమ్మలపురము గ్రామము నందు చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ యం.యాగ్నిక్ గారి ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా మరియు డెంగీ మసోత్సవం కార్య క్రమం నిర్వ హించటం జరిగినది. ఈ కార్యక్రమములో భాగంగా గ్రామము లోని ఉన్నత పాఠాశాల నందు విద్యార్థులకు అవగాహన కార్య క్రమము నిర్వహించి తదుపరి గ్రామము నందు ర్యాలీ నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామ ప్రజలు వాతావరణం లో మార్పు వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని డయేరియా సోకకుండా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, నిలువ ఉన్న ఆహార పదార్థాల ను తినరాదు అని,చేతులు పరిశుభ్రం గా కడుకోవలని సూచించారు. మలేరియా సూపర్ వైసర్ కే. ఇజ్రాయెల్ గారు మాట్లాడుతూ దోమల వలన 5 రకాల వ్యాధులు సంభవిస్త యని కావున దోమలు పుట్టకుండా కుట్ట కుండ చూసుకోవాలని, ఇంటి పరిసాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని,దోమ తెరలు వాడాలని నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో మడ్డి ఆయిల్ గానీ ఎబెట్ గానీ చల్లాలి అని తెలియ జేశారు. 0 నుండి 5 సంవత్సారాలు లోపు తల్లులు అప్రమత్తం గా ఉండాలని డయేరియా సోకకుండా అప్రమత్తం గా ఉండాలని పి.హెచ్.యన్,సూపర్ వైయస్ఆర్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.యన్, పి.సూర్యకుమారి, సబ్ యూనిట్ ఆఫీసర్ సి. హెచ్.రమేష్ బాబు ,సూపర్ వైసర్లు కె.సత్యనారాయణ రెడ్డి, కె.పద్మావతి ఎ.యన్.యం,యస్. డి భాను,సి.హెచ్. ఓ ఎస్.కె . మీరా వలి, హెల్త్ అసిస్టెంట్ ఏ.భరత్ భూషణ్,104 సిబ్బంది చాంద్ భాష,ఆశా కార్యకర్తలు ఎ.కాశీ ఈశ్వరి,యం. లక్ష్మీ దేవి, డి. కాశమ్మ,యం. పవిత్ర,హుసేన్ బీ. తదితరులు పాల్గొన్నారు.